


నేటి దినపత్రిక

# సూర్య అన్నమయ్య

www.suryaa.com

శుక్రవారం | 24 అక్టోబర్ 2025

పేజీలు 8




# కల్తీ మద్యంకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

- కల్తీ మద్యం ఆదేశాలు తాడేపల్లి ప్యాలెస్ నుండే
- కూటమి ప్రభుత్వం ను ఎదుర్కోలేక కుట్రలు పన్నుతున్నారు,,
- రాజంపేట వైన్ షాపులో సురక్ష యాప్ పరిశీలించిన చమర్తి
- ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం,, -నకిలీ మద్యం పై ఉక్కుపాదం
- తప్పు చేస్తే చర్యలు తీసుకునే దమ్ము మాకుంది,,,
- వైసీపీ లాగా ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం కూటమి ప్రభుత్వానికి చేత కాదు,,
- టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు,,

**రాజంపేట,మేజర్ న్యూస్:** కల్తీ మద్యానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని, తన దినామీలు వైయస్ అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డిలతో విదేశాలలో కూడా నకిలీ మద్యం తయారు చేసే పనితనం వారికే ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం విషయంలో దొంగే అవతల వారిని దొంగ దొంగ అరుస్తున్నట్లు ఉందని, వైసీపీ హయం నుండి నకిలీ మద్యం తయారు చేస్తూ కూటమి ప్రభుత్వం వచ్చాక వైసిపి నాయకులు కుట్ర పన్ని మరి ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం ఉంచి తమ కోవర్టుల ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుట్రలు పన్నారని, ఆరోపణలు వచ్చిన వెంటనే కేసు నమోదు చేసి పార్టీ నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సస్పెండ్ చేశాం అని,మరి వేల మంది ప్రాణాలు తీసిన వైసిపి నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేసే ఆ దమ్ము వైసీపీ కి ఉందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో నకిలీ మద్యం లో పాత్ర ఉన్న నాయకులకు సిగ్గు లేకుండా ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారనీ, మంత్రి పదవులు కూడా ఇచ్చారని, లిక్కర్ మాఫియా కేసులలో ఇరుకున్న వైసీపీ తప్పించులేక ప్రభుత్వం పై కుట్రలు చేస్తుందని,మిథున్ రెడ్డి బెయిల్ పై వచ్చిన వెంటనే ఈ కుట్ర బయటపెట్టారు అంటే అర్థం ముందుగానే పథకం ప్రకారమే ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా కుట్రలు పన్నారని స్పష్టమవుతుందని, వైసీపీ డైరెక్షన్ లో నే ములకల్ చెరువు ,ఇబ్రహీం పట్నం నకిలీ మద్యం అంశం బయటికి వచ్చిందని,నిందితుడు జనార్దన్ రావు ఆఫ్రికా వెళ్ళే ముందు జోగిరమేష్‌ను ఎందుకు కలిశారో చెప్పాలని,జగన్,జోగిరమేష్ కుట్రల్లో భాగంగానే జనార్దన్‌రావు పనిచేశారనీ,వైసీపీ హయాంలో 30 వేల మంది కల్తీ మద్యానికి బలయ్యారనీ,అప్పుడు వైసీపీ నాయకులు ఎందుకు మిగతా 2లో



# ఫెవికాల్ వీరుడు

## నియోజకవర్గాన్ని వదలడు,,,

ఏ పార్టీ అధికారంలో ఉన్న అడుగులకు మడుగులొత్తడమే పని

- * ప్రశ్నిస్తే అనారోగ్య సాకులు,,,
- * సొంత మండలంలో అధికార పెత్తనం,,,
- * దోపిడికి సంపూర్ణ సహకారం,,,




**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** భూమి గుండ్రంగా తిరిగినట్లు ఆ అధికారి కూడా క్రింది స్థాయి అధికారుల నుండి ఇస్తాయి అధికారిగా ఎదిగిన రైల్వేకోడూరు నియోజకవర్గం చుట్టూనే తిరుగుతున్నారు. గతంలో ఏఈగా పనిచేసినప్పుడు కూడా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని విధులు నిర్వహించి, నేడు ఉన్నత హెూదాలో కూడా అదే నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తూ ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు అడుగులకు మడుగులొత్తుతూ తన హవా కొనసాగిస్తున్నారు. గత వైసిపి గవర్నమెంట్ లో రైల్వే కోడూరు లోని పని చేసిన ఆయన ప్రస్తుత గవర్నమెంట్ లో కూడా అక్కడే పని చేయడం చూస్తుంటే ఆయన చాకచక్యం ఎలాంటిదో ఇస్తే అర్థం చేసుకోవచ్చనీ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. భారీగా నిధులు గోల్మాల్ చేసే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నామన్న అధికారులకు నాలుగు రూపాయలు చేతిలో మిగలాలన్నా, చేయని మిగతా 2లో

# నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకోం

- -రైస్ మిల్లుకు రామచంద్ర నాయుడుకు ఏలాంటి సంబంధం లేదు
- -మా కుటుంబంలో వైసిపి నాయకులు చిచ్చు పెడుతున్నారు
- -వైసిపి హయాంలో 7 మందిపై కేసులు పెట్టినారు
- -రైస్ మిల్లుకు సంబంధం లేదని ఆఫిడవిట్ ఎవ్వరు ఇచ్చారు
- -టిడిపి నాయకుడు వైసిపి వాళ్లకు సపోర్టు చేస్తున్నారు
- -మీడియా సమావేశంలో పాలఏకర కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గత రెండు రోజుల కిందట రామచంద్రనాయుడు తనపై నిరాధారమైన ఆరోపణలు చేశాడని, అర్థం లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని పాల ఏకర కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఆరోపించారు. గురువారం నాడు రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలంలోని తన నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అన్న రామచంద్ర నాయుడు ఉమ్మడి ఆస్తి అయిన రైస్ మిల్లును రూ. 50 లక్షలకు అమ్మివేసినట్లు నాపై ఆరోపించారని తెలిపారు. ఈ ఆరోపణలు నిరాధారమని ఆయన కొట్టి పడేశారు. 1989లో నా కష్టార్జితంలో గ్రామోదయ పథకం కింద దేవపట్ల బ్యాంకు ద్వారా రూ.60 వేలు రుణం తీసుకుని రైస్ మిల్లును నిర్మించినట్లు ఆయన తెలి పారు. అనంతరం 2012లో రైస్ మిల్లును అప్గ్రేడ్ చేసేందుకు విద్యుత్ అధికారులకు రూ.3.50 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. అనంతరం సంబేపల్లె స్టేట్ బ్యాంకు నుంచి రూ.16 లక్షల రుణం తీసుకున్నానని తెలిపారు. ఈ విధంగా రైస్ మిల్లును నేను అభివృద్ధి చేసుకుంటుంటే రామచంద్రనాయుడు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. 2023 లో రైస్ మిల్లుకు నాకు ఎలాంటి సంబంధం లేదని లాయర్ ద్వారా రామచంద్ర నాయుడు ఆఫడవిట్ నాకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం నాపై నిందలు వేస్తున్నాడని తెలిపారు. అంతే కాకుండా 2000వ సంవత్సరంలో నా దగ్గర నుంచి రామచంద్రనాయుడు రూ.1.47 లక్షలు తీసుకున్న ట్లు ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా రామచంద్రనాయుడు నా రైస్ మిల్లు సర్వీసు నెంబరు వేసుకుని ఆయన కోడలి పేరిట అక్రమంగా రిజిస్టర్ చేయించుకున్నారని ఆరోపించారు. అనంతరం సంబేపల్లె నాయకుడు ప్రతాప్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరి మా కుటుంబంపై రామచంద్ర నాయుడు కక్ష్య సాధిస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా మా కుటంబ సభ్యులు 7 మందిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయించాడని తెలిపారు. ప్రతాప్ రెడ్డిని, శ్రీకాంత్ రెడ్డిని అడ్డం పెట్టుకుని ఈ కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. ఈ క్రమంలో 2021లో నా రైస్ మిల్లుకు విద్యుత్ కనెక్షన్ ను కట్ చేయించారని ఆరోపించారు. అనంతరం మిగతా 2లో





## అన్నమాచార్య పీజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభావర్ధనం

**రాజంపేట,మేజర్ న్యూస్:**కడపలోని కె.ఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎక్సెల్సియర్ –2025" అనే జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థుల మీట్‌లో అన్నమాచార్య పీజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి విశిష్టత సాధించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న అనేక విశ్వవిద్యాలయాలు మరియు పీజీ కళాశాలల విద్యార్థుల సానుకూల పాల్గొనికతో ఘనంగా జరిగింది. ఎక్సెల్సియర్ కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా ం "చక్రవ్యూహ్" "సహరజిత్" "ఫిన్ శాస్త్ర" విభజించారు. ఇవన్నీ విద్యార్థుల వ్యాపార అవగాహన, ఆర్థిక విశ్లేషణ, మరియు మానవ వనరుల నిర్వహణలో సృజనాత్మకతను అంచనా వేసే విధంగా రూపుదిద్దుకున్నాయి. ఈ పోటీలలో అన్నమాచార్య పీజీ కాలేజ్ విద్యార్థులు జట్టు రూపంలో చురుకుగా పాల్గొని గౌరవప్రదమైన విజయాలను నమోదు చేశారు. "ఫిన్ శాస్త్ర–ఫైనాన్స్ గేమ్" విభాగంలో ఆర్. భారత్ కుమార్, వై. కార్తీక్, బి. కిషోర్ లతో కూడిన బృందం రెండవ బహుమతిను గెలుచుకోగా, "చక్రవ్యూహ్– మార్కెటింగ్ గేమ్" విభాగంలో పి. వరలక్ష్మి మరియు ఎల్. వర్ష కావ్య లు మూడవ బహుమతి సాధించారు. విద్యార్థుల ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు మేనేజ్‌మెంట్ రంగంలో తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజేత విద్యార్థులను అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి గారు, వైస్ ఛైర్మన్ శ్రీ సి. యెల్లారెడ్డి గారు, మరియు పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. డి. జె. సమత నాయుడు గారు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, జట్టు సమన్వయం, మరియు సృజనాత్మక ఆలోచనలను ప్రశంసిస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.

## నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉరూకోం

**(మొదటి పేజీ తరువాయి)**హైకోర్టు చీవాట్లు పెట్టడంతో రెండు రోజుల తర్వాత మళ్లీ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇక ముఖ్యంగా రైస్ మిల్లు మొత్తం అంచనా రూ.16 లక్షలు అయితే రామచంద్ర నాయుడు రూ.50లక్షలు అవుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక టన్ను మిషన్ రూ.50 లక్షలు అవుతుందా రామచంద్రనాయుడు అని ప్రశ్నించారు. వైసిపి నాయకులుతో కలసి నా కుటుంబాన్ని రచ్చకీడుస్తు న్నారన్నారు. రైస్ మిల్లుపై రామచంద్రనాయుడు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. రైస్ మిల్లు మొత్తం నా కష్టార్జితం అన్నారు. గతంలో ప్రతాప్ రెడ్డి నేను రైస్ మిల్లు ఏర్పాటు సమయంలో చాలా ఇబ్బందులకు గురి చేశారన్నారు. హైకోర్టులో ఉపసమనం కలుగపోతే చాలా ఇబ్బందులు పడేవారమని గుర్తు చేశారు. మానాన్న నుంచి వచ్చిన ఉమ్మడి ఆస్తులను రామచంద్ర నాయుడుకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మా కుటుంబంలో చిచ్చుపెట్టిన వారికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. వైసిపి పార్టీ హయాంలో నేను లొంగలేదని ఉద్దేశంతో మా అన్న రామచంద్రనాయుడును అడ్డం పెట్టుకుని వైసిపి నాయకులు కక్ష్య సాధింపు చర్యలు చేపడు తున్నారని తెలిపారు. తాటాకు చెప్పుళ్లకు భయపడేది లేదని హెచ్చరించారు. అనంతరం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ బిసి సాధికారిక సాధన సమితి సభ్యులు గుట్టబాబు అలియాస్ శివ ప్రసాద్ నాయుడు ఏ విధంగా తన లాడ్జిలో వైసిపి వాళ్లకు మీడియా సమావేశం ఏర్పాటుకు అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. దీనిని బట్టి చూస్తే లోలోపల గుట్టబాబు కూడా వైసిపి నాయకులకు సపోర్టు చేస్తున్నారని అర్థం అవుతుంద న్నారు. రామచంద్రనాయుడు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు అని గుట్టబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపినాయకులు ప్రభకర్ నాయుడు, రవీంద్రనాయుడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# కల్తీ మద్యంకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజల కోసం ముందుకు రాలేదని, అటు జగన్ రెడ్డి,ఇటు పెద్దిరెడ్డి కుటుంబాలే నకిలీ మద్యం కు కేంద్ర బిందువులుగా ఉన్నారని, ఆఫ్రికా కల్తీ మద్యం ఆంధ్రా లో ప్రవేశ పెట్టిన ఘనత జగన్ దే అని, వై ఎస్ అనిల్ రెడ్డి,వై ఎస్ సునీల్ రెడ్డి లు జగన్ బినామీలుగా నకిలీ మద్యం వ్యాపారులు చలామణి అవుతున్నారని,తప్పు చేస్తే ఎంతటి వారు అయినా చర్యలు తీసుకునే దమ్ము మా ప్రభుత్వానికి ఉందనీ, వైసీపీ హయాంలో కల్తీ మద్యంలో ఒక్కరి పై అయినా చర్యలు తీసుకున్నారా అని, వాస్తవాలను బయటికి తీసేందుకు సిట్ వేశాం, అందరి భాగవతాలు బయటికి వస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు,రాజంపేట టిడిపి మండల అధ్యక్షులు మేడికొండు రవి కుమార్ నాయుడు, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, గీతాంజలి విద్యాసంస్థల రమణ, లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, దొంతం శివ, సుబ్బరాజు, కళాధర్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### ప్రజల ఆరోగ్యం కోసమే ఎక్సైజ్ సురక్ష యాప్,,

ప్రజల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రవేశపెట్టిందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు తెలియజేశారు. గురువారం ఎక్సైజ్ సురక్ష యాప్ పనితీరును రాజంపేటలో మద్యం దుకాణాలను ఆయన ఎక్సైజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ సురక్ష యాప్ మద్యం ప్రియులు డౌన్లోడ్ చేసుకోవాలని,కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అందుబాటులో తెచ్చిందని, సురక్ష యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం వల్ల అది ఒరిజినల్ లేదా నకిలీ మధ్యమా గుర్తించవచ్చునీ, ప్రజలు స్కాన్ చేసిన వెంటనే వారికి



యాప్ ద్వారా తెలుస్తుందనీ, ప్రజల ఆరోగ్యం కోసమే నాణ్యమైన మద్యం అందుబాటులో తెచ్చేందుకు నకిలీ అరికట్టేందుకు సురక్ష యాప్ ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో నకిలీ మద్యం జె బ్రాండ్లు తయారుచేసి ఎంతోమంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారనీ,కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యాన్ని అరికట్టడమే కాకుండా ఒరిజినల్ బ్రాండ్స్ ఇస్తూ మద్యం రేట్లు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లిక, మరియు ఎక్సైజ్ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, రాజంపేట మండల అధ్యక్షులు, సుబ్రహ్మణ్యం నాయుడు, రవికుమార్ నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు దొంతం శివ, గీతాంజలి రమణ, బాపనయ్య నాయుడు,లక్ష్మీనారాయణ, సుబ్బరాజు, కొల్లి రెడ్డయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, కళాధర్, శంకర్రాజు, సతీష్, సతీష్ రాజు, బిజెపి నాయకులు వినోద్, పోలి శివకుమార్, శివరాం నాయుడు, పలువురు టిడిపి ఓకే నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఫెవికాల్ వీరుడు,,, నియోజకవర్గాన్ని వదలడు,,,

**(మొదటి పేజీ తరువాయి)**పనులను చేసినట్లు చూపించాలన్న, గతంలో చేసిన పనులను వేరే కేటాయింపుల లో పెట్టుకుని సొమ్ము చేసుకోవాలన్న ఈయన అందించే సహకారం అంతా కాదని, అందుకే ప్రభుత్వం ఏది ఉన్న నాయకులకు ఈయన అత్యంత అచ్చొచ్చిన అధికారిగా అడ్డదారిలో దోచుకునే వారికి కనబడుతున్నారని, కూటమి ప్రభుత్వంలో కూడా చాలామంది నాయకులకు ఈయన కల్పవృక్షంగా కనిపించడంతో ఆ అధికారి మద్దతుతో భారీగానే అవకతవకలు జరిగినట్లు పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అయితే స్థానికుడు కావడం ఎవరైనా అవినీతి చేసిన పట్టించుకునే మనస్తత్వం లేని మంచి అధికారి కావడంతో ప్రభుత్వ సొమ్ము దోచుకున్న నాకెందుకు నాకు వచ్చే ప్రతిఫలం వస్తుంది కదా అని ఆలోచించే అధికారి కావడంతో ఈయన ఫెవికాల్ వేసుకొని రైల్వే కోడూరు లోనే కూర్చున్న ఏ అధికారి గాని,నాయకుడు గానీ ఆయనను నెత్తిన పెట్టుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి.

### ఫెవికాల్ వీరుడికి విముక్తి లేదా?

రైల్వే కోడూరులో ఫెవికాల్ వీరుడుగా పేరుపొందిన ఈ అధికారి బాగోతం అంతా ఇంతా కాదు. కమిషన్ లేనిదే కనికరించే ప్రసక్తే ఉండదు. ప్రతి పనికి పర్సెంటేజ్ తీసుకుంటూ కొంతమంది నాయకులు చేస్తున్న నిబంధన విరుద్ధమైన పనులకు కూడా వంత పాడడం ఈ అధికారికి అలవాటనే విమర్శలు ఉన్నాయి. రైల్వే కోడూరు నియోజకవర్గం లోని తిరుగుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం వాసిగా పేరుపొంది ప్రభుత్వాలు ఏవైనా అధికారులకు కావలసిన అన్ని రకాల సేవలు అందిస్తూ వసూల్ రాజాగా పేరుపొందిన ఈ అధికారిపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి ఇక్కడ నుండి సాగనంపితే రైల్వేకోడూరు నియోజకవర్గంలో అనేక పనులు పారదర్శకంగా జరుగుతాయని పలువురు తెలియజేస్తున్నారు.

### నో ఆన్సర్ ఓన్లీ హెల్త్ అప్డేట్,,

ఎవరైనా ఫలానా పనులు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని, పలాన వారు ఇలా చేస్తున్నారని చెప్తే వెంటనే అధికారి చెప్పే సమాధానం అన్ని చోట్ల అలాగే జరుగుతుంది, అయినా నాకు హెల్త్ ప్రాబ్లం గా ఉంది, నా ఆరోగ్యం సరిలేదు దయవుంచి నన్ను ఇబ్బంది పెట్టొద్దు డైలాగుతో అవినీతిని ఎలా సక్రమమైన మార్గంలో నడిపించవచ్చు ఈ అధికారినీ చూస్తే అర్థమవుతుంది. అందుకే నేటి దినపత్రిక సూర్య రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఈ అధికారి హయాంలో గతంలో జరిగిన పనులకు ఎలా అడ్డదారులు ఆమోదముద్ర వేశారో సాక్షాదారాలతో సహా వరుస కథనాలతో ప్రజల ముందుకు ఉంచేందుకు సిద్ధమైంది. సోమవారం సోమవారం నాడు వెలువడే ఈ అధికారి బాగోతం సాక్షాదారులతో అట్ట బయలు కానుంది. ఇందుకు సంబంధించి ప్రజలే అవినీతి భాగవతాన్ని బట్టబయలు చేయనున్నారు.

# విద్యార్థులు శాసనసభలో పాల్గొనే సువర్ణ అవకాశం

## – రాజ్యాంగ దినోత్సవం ఉత్సవాల్లో భాగంగా పోటీలు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలు,కేజీబీవీ, ఏపీఎంస్ అండ్ ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలల్లో 8 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగదినోత్సవం ఉత్సవాల్లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నేడు అనగా శు క్రవారం పోటీలు నిర్వహించి పాఠశాల స్థాయిలో వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 6 మందికి క్విజ్ నిర్వహించి అందులో ముగ్గురిని మండలస్థాయిపోటీలలో 25వ తేదిన 10 గంటలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే పోటీలకు ఉపాధ్యా యుల పర్యవేక్షణలో హాజరయ్యేటట్లు చూడవలేన న్నారు. మండల స్థాయిలో వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన 3, ఎన్నికల్లో ప్రతిభ కనబరిచిన 3 ఇందులోని6మందికిక్విజ్ నిర్వహించి ముగ్గురిని నియోజకవర్గస్థాయిపోటీలకు పంపబ డును. నియోజకవర్గస్థాయి పోటీలు 26వ తేదీ జరుగు నని,ఈపోటీలుజరిగేస్థలాన్ని 25వ తేదీ సాయం త్రం తెలియజేయబడునన్నారు.ప్రతి మం డలం నుండిమొదటి ముగ్గురిని (తప్పనిసరిగా ఒక బాలిక ఉండే విధంగా) నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపబడునన్నారు. నియోజకవర్గస్థాయి నుండి వ్యా సరచనపోటీలు,ఎన్నికల్లోముగ్గురిచొప్పున ఇందు లోని6 మందికిక్విజ్ నిర్వహించి అందులో ఒక్కరిని ఎంపికచేస్తారు. ఒక్కొక్కనియోజకవర్గానికి ఒక్కరిని చొప్పున175మందినిరాష్ట్రస్థాయి విద్యా ర్థులకు అసెంబ్లీకిపంపబడునన్నారు.కావునప్రధా నోపాధ్యా యులుఅందరూ విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి వ్యాసరచన,ఎన్నికలపోటీలకువిద్యార్థులకు పాఠశాల/మండల/నియోజకవర్గస్థాయిలో ఏఅం శము లలో పోటీలు నిర్వహించబడునో ముందుగాతెలియ చేసి, సంసిద్ధులనుచేయవలెనని,ప్రతిభగల విద్యార్థులం దరూ పాల్గొనేవిధంగాచూడాలని స్పష్టం చేశారు.

## అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించండి



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పుడు పడుతున్న వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశం చాలా ఉన్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ పోల్లు, వైర్లు, మోటార్లు, మీటర్లు తాకవద్దు. దుస్తులు బయట ఆరేసేటప్పుడు, ఎలక్ట్రిక్ వైర్లకు దగ్గరగా ఆరేయవద్దు.పొలాల్లో పనిచేస్తున్నప్పుడు కరెంట్ వైర్లు నేలమీద పడి ఉన్నాయేమో చూసుకోండి.నీటితో నిండిన ప్రదేశాల్లో విద్యుత్ లైన్లు ఉన్నాయేమో ముందుగా గమనించి చిన్నపిల్లలను, వృద్ధులను విద్యుత్ వైర్ల దగ్గరికి రానివ్వవద్దు.అనుమానాస్పదంగా ఎక్కడైనా వైరు కిందపడితే వెంటనే ఎలక్ట్రిసిటీ అధికారులకు సమాచారం ఇవ్వండని అన్నారు. నీరు తాకిన స్విచ్‌లు లేదా మోటార్లను తక్షణం ఆన్ చేయకండి. నీటి గుంతల, చెరువుల,ఏటువాగుల దగ్గరికి వెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించండి. వర్షాల సమయంలో నీటిని మరిగించి తాగండనీ దాంతో రోగాలు దూరంగా ఉంటాయి.ఆయన పార్లమెంటు నియోజకవర్గ ప్రజలను దృష్టిలో ఉంచుకుని తెలియజేశారు.

## కోటి సంతకాల సేకరణలో వైసీపీ కోడూరు ఇన్చార్జి కొరముట్ల



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం చియ్యవరం గ్రామ పంచాయతీ యస్ఆర్ కాలనీ నందు గ్రామస్థులతో కలిసి రచ్చబండ కార్యక్రమం వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, రామకృష్ణ, శివయ్య,ఎంపీటీసీలు జనార్దన్ రాజు బందారు మల్లికార్జున,ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు గుణిశెట్టి రమేష్ ల్,ఎక్స్ ఎంపీటీసీ బత్తిన ఆనందయ్యా యాదవ్,సుదర్శన్ రాజు, శంకరయ్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భర్త చేతిలో భార్య హత్య : ఇద్దరు చిన్నారులు అనాథలు



కె.వి పల్లి మేజర్ న్యూస్: కె.వి.పల్లి మండలం మారేళ్ళ గ్రామం కొండకిందపల్లి హరిజనవాడలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ఉటుపల్లి రమణ తన భార్య యశోదమ్మ (38)ను హతమార్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు రమణ, యశోదమ్మ దంపతులు కొన్ని సంవత్సరాలుగా కువైట్‌లో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన ఈ దంపతుల మధ్య అనుమానాలు, మనస్పర్థలు తీవ్రరూపం దాల్చాయి. ఆవేశంతో రమణ భార్యపై దాడి చేసి ఆమెను అక్కడికక్కడే హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. యశోదమ్మ మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోవడంతో ఆవేదనలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న కలకడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న, కె.వి.పల్లి ఎస్.ఐ. బృందంతో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## పిడుగుపడి గుడిసె దగ్ధం

### -దగ్ధమైన వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పనిముట్లు

వీరబల్లి, మేజర్ న్యూస్: మండలంలోని దిగువరాచపల్లి గ్రామ సమీపంలోని ఊట్లకుంట వద్ద బొంగాని వెంకటరమణ అనే రైతు తన పొలంలో రైతు ఏర్పాటు చేసిన గుడిసె పై బుధవారం అర్ధరాత్రి పిడుగు పడింది. పిడుగుపాటుకు గుడిసె దగ్ధమైంది. గుడిసెలో నిల్వ ఉన్న వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, ఎరువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. భారీ వర్షం కురుస్తుండటంతో రైతు వెంకటరమణ పొలం నుంచి ఇంటికి వెళ్లాడు. వెళ్లిన కాసేపటికి గుడిసె పై పిడుగు పడింది. పిడుగు పడిన సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.









## దెబ్బతిన్న రోడ్లను సొంత నిధులతో క్రమబద్ధీకరించిన యువనాయకులు ఎనుగొండ ప్రసాద్ నాయుడు

కలకడ,మేజర్ న్యూస్: గుడిబండ పంచాయతీలో రోడ్లను స్థానిక తెలుగుదేశం నాయకులు ఎనుకొండ ప్రసాద్ నాయుడు సొంత నిధులతో రోడ్లను క్రమబద్ధీకరించారు. అలాగే తిప్పుగారిపల్లి నుంచి తెట్టు, (నాయనోరిపల్లి )కు తిప్పి గారి పల్లి నుంచి గుడిబండకు వెళ్లె మార్గము, గుడిబండ నుంచి చౌక్కానవారిపల్లె వెళ్ళు మార్గము లలో రోడ్డుకి ఇరువైపులు ఉన్నటువంటి చెట్లను కొట్టి గ్రామస్తులకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రహదారులను బాగు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎనుగొండ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ గుడిబండ పంచాయతీలోని పల్లె పల్లెకు ఉన్నటువంటి కనెక్టివిటీ రోడ్లు దెబ్బతిన్నాయని, అలాగే రోడ్డుకి ఇరువైపులా చెట్లు పొదల పొదులుగా ఏపుగా పెరిగిపోయాయని రహదారిలో ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడకపోవడం వలన గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాభావంతో మట్టిరోడ్లు పూర్తిగా బురదమయం అయిపోయాయని, పంచాయతీలోని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండదానికి రహదారులకు సొంత నిధులతో మరమ్మతులు చేయించమని పేర్కొన్నారు. గుడిబండ పంచాయతీ తెలుగుదేశం నాయకులు ఆనంద రెడ్డి,పీరయ్య,పెద్దన్న పంచాయతీ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యంత కీలకమైన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలి

### - ప్రతి జిల్లాలో వీవర్ శాలలు ఏర్పాటు చేయాలి

### - చేనేత విభాగం రాష్ట్ర నాయకులు ఓర్సు వీరభాస్కర్ విజ్ఞప్తి

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఏపీలో అత్యంత కీలకమైన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత మంత్రులు,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మదనపల్లి పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ పేర్కొన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోట్లో ఏర్పాటు చేసిన చేనేత సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవసాయం రంగం తరువాత చేనేత రంగంపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు.కావున చేనేత కార్మికులు,నేతన్నలకు వీవర్స్ శాల అనేది చేనేత కార్మికుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి,వారికి ఆధునిక మగ్గాలు, సాధనాలను అందించడానికి ఏర్పాటు చేసిన ఒక కేంద్రం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి,వెంకటగిరి, మదనపల్లె, ధర్మవరం, యాడికి,పల్నాడు, నంద్యాల, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, బాపట్ల, సత్యసాయి,మన్యం, అనకాపల్లి,కాకినాడ, అన్నమయ్య, శ్రీబాలాజీ, అనంతపురం,శ్రీకాకుళం, విశాఖపట్నం,ప్రకాశం, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి,కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం,శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలతోపాటు రాష్ట్రంలో చేనేతకు ప్రసిద్ధి చెందిన ప్రాంతాలలో చేనేత కార్మికుల కొరకు వీవర్స్ శాలలను ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా చేనేత కార్మికులకు అవసరమైన శిక్షణ,నైపుణ్యాలు మరియు ఆధునిక మగ్గాలను అందించడం ద్వారా వారి ఉత్పత్తుల నాణ్యతను పెంచాలన్నారు.కార్మికుల ఆదాయాన్ని పెంచడం,వారి బతుకుదెరువులను మెరుగుపరచడం మరియు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులను తయారు చేయడానికి సహాయపడుతుందన్నారు.ఇప్పుడు మన మంగళగిరిలో ఏర్పాటు చేసిన వీవర్స్ శాల,ఆధునిక సదుపాయాలతో 20 మగ్గాలను కలిగి ఉంది,ఇది కార్మికులకు కొత్త కళను సంతరించుకునేలా చేస్తుందన్నారు.వివిధ నియోజకవర్గాలలో స్థానిక చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడానికి వీవర్స్ శాలలు ఇతరుల మన రాష్ట్రంలోని ఎక్కడ అయితే మన రాష్ట్రంలోని చేనేత కార్మికులు నేతన్నలు ఉన్నారో,అన్ని ప్రాంతాలలోని వీటిని ఏర్పాటు చేనేత కార్మికులకు అండగా నిలవాలని కోరారు.ఐటీ మంత్రి నారా లోకేష్,చేనేత జౌళిశాఖ మంత్రి కే.సవితమ్మలు చేనేత రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.



## గాఢ నిద్రలో మునిగి తేలుతున్న వైద్య ఆరోగ్యశాఖ



కేవి పల్లి మేజర్ న్యూస్: కేవలం డబ్బులు కోసం ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి మైనర్ బాలికకు పురుడు పోసి బిడ్డను మాయం చేసిన కానరాని వైద్య ఆరోగ్య శాఖ చర్యలు పీలేరు పట్టణంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మైనర్ బాలిక కు పురుడు పోసి బిడ్డ ను మాయం చేసిన సంఘటన సంచలనం రేపింది ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే ఐసిడిఎస్ అధికారులు ఉలిక్కిపడి హుటాహుటిన హాస్పిటల్ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి బిడ్డను వారి సంరక్షణ లోకి తీసుకోవడం జరిగింది కానీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం ఇంకా గాఢ నిద్రలో నే మునిగి తేలుతున్నారని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ఈ సంఘటన జరిగి కొన్ని వారాలు గడుస్తున్నా వైద్య నిబంధనలను ఉల్లంఘించిన హాస్పిటల్ ను సీజ్ చేసి డాక్టర్ ప్రాక్టీసు నిషేధించే అవకాశం ఉన్న అవి మాకు సంబంధం లేనట్టు వైద్య ఆరోగ్యశాఖ వ్యవహరించిన తీరు చూస్తుంటే ఈ ప్రభుత్వ హయాంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పనితీరు ఏవిధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఎవరైనా పొరపాటు చేస్తారని కానీ అదే వృత్తిగా ఎంచుకొని వైద్య వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవాలి అని చూసే వారిపై చర్యలు తీసుకోకుండా చిన్న సమస్యను బూచిగా చూపించి కొన్ని హాస్పిటల్స్ ను సీజ్ చేస్తున్నారంటే ఈ జిల్లా వైద్య శాఖ అధికారుల ఉద్దేశం ఏ విధంగా ఉందో ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ నిబంధనలను పాటించిన మాధవి హాస్పిటల్ పై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలకు శ్రీకారం చుట్టుతామని ఆయన హెచ్చరించారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకొని తీరుతాం

▪ మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం ▪ రెండవరోజు కొనసాగిన రచ్చబండ,సంతకాలు సేకరణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమించి అడ్డుకుంటామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె మున్సిపాలిటీ 3,6 వార్డులు,మదనపల్లె మండలం కొత్తపల్లి,రామ సముద్రంలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కోసం రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా పోస్టర్ల ఆవిష్కరణ,సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పేదవిద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందాలని భావించి రూ.8,480 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని గత వైసిపి ప్రభుత్వంలో నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని గుర్తుచేశారు.2023-24 లో విజయనగరం,రాజమండ్రి,ఏలూరు,మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలు ప్రారంభించి వాటిల్లో



750 ఎంబీబీఎస్ సీట్లను జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు.పాడేరు,పులివెందుల మెడికల్ కాలేజీలను సిద్ధం చేశాక జాతీయ వైద్య మండలి యాభై సీట్ల చొప్పున ఇస్తామని చెప్తే ఇవ్వొద్దని లేఖ రాసి చంద్రబాబు విద్యార్థులకి అన్యాయం చేశారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతమిగిలినపదికాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి ఇవ్వడం దుర్మార్గమైందని,తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దీనివల్ల పేద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థులకి మెడికల్ చదువులు అందని ద్రాక్షగా మారనున్నదని,ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా చంద్రబాబు నాయుడు,లోకేష్ లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తుల్ని,భూముల్ని తమ బినామీలకి కట్టబెట్టారని విమర్శలు చేశారు.జగన్మోహన్ రెడ్డి పేదల కోసం పరితపిస్తే, చంద్రబాబునాయుడు కార్పొరేట్ వర్గాలు,బినామీల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.మెడికల్ కాలేజీలను యధాతథంగా కొనసాగించేంత వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వ మెడలువంచుతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నియోజకవర్గం పరిశీలకులు అనీషా రెడ్డి,వైకాపా స్టేట్ సీడబ్ల్యూసి మెంబర్ షమీమ్ అస్లాం, మునిసిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,జెడ్పిటిసి ఉదయ్ కుమార్,దండు కరుణాకర్ రెడ్డి,జింకాచలపతి,ప్రసాద్ బాబు,షేక్ ఇర్ఫాన్, వలసపల్లె సర్పంచ్ గువ్వల నాగరాజ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,నాగిరెడ్డి, రహీమ్,చరణ్,సుధాకర్,శారదా రెడ్డి,వినుతా బాయి,నాగమణి, అమ్మాజాన్, షమ,ఇర్ఫాన్ ఖాన్, శ్రీనివాసులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బి.కొత్తకోట పీఏసిఎస్ నూతన కార్యవర్గం ప్రమాణం

– ఘనంగా సన్మానించిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ దంపతులు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పీఏసిఎస్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం గురువారం అట్టహాసంగా జరిగింది.ఛైర్మనుగా డేరంగుల నారాయణ,సభ్యులుగా గట్టు రెడ్డెప్ప, రమణా రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు.సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి యస్.యం.ఫర్వీన్ తాజ్,నూర్ అహమ్మద్ దంపతులు హాజరయ్యారు.ఇందులో భాగంగా నూతన కార్యవర్గ సభ్యులను వారు దుశ్శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మరోసారి విధేయతకు పట్టం కట్టిందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన డేరంగుల నారాయణను పిఏసిఎస్ చైర్మనుగా ఎంపిక చేయడం హర్షణీయమన్నారు.పిఏసిఎస్ బలోపేతానికి నూతన కమిటీకృషి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో కార్యాలయసీఈఓఆదినారాయణ,శేఖర్,ఎం.యస్.నాసర్,బుక్కపట్నం బాషా, చౌడప్ప,పద్మనాభ,నాగరాజు,చలపతి,వెంకటరమణతదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో మెడికల్ క్యాంపులు

డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య ఆదేశాలతో పల్లెల్లో వైద్య సేవలు



**చిట్వేలి, మేజర్న్యూస్ :** భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా 21 గ్రామపంచాయతీలోనూ వైద్య సేవలు అందాలన్న లక్ష్యంతో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య, ఆదేశాల మేరకు చిట్వేలి, మండల వ్యాప్తంగా 13 సచివాలయాల పరిధిలో ప్రభుత్వ ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ భాష పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను గురువారం, చేపట్టారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక ప్రజలు ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆలోచన ప్రజలపై ఉండడంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారు. ఒకేరోజు 13 చోట్ల మెడికల్ క్యాంపులు పెట్టడం తద్వారా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం వారికి కావలసిన తగిన మందులు ఇవ్వడం జరిగింది. మిగిలిన పంచాయతీకి సంబంధించిన గ్రామాల్లో కూడా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని వైద్యాధికారులు తెలిపారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలను ఆనుకొనిఉన్నగిరిజనకాలనీలను దృష్టిలో పెట్టుకొని ఆయా కాలనీలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. చిన్నపిల్లలు వృద్ధులు, గర్భిణీ స్త్రీలకు, పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఈ యొక్క మెడికల్ క్యాంపులను పూర్తిస్థాయిలోనిర్వహిస్తామనికూడా తెలియజేశారు. చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు సమ్మెలో ఉన్న కారణంగా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఈ కార్యక్రమాలు చేపట్టడం పట్ల ప్రజల్లో వైద్య శాఖ పై నమ్మకం పెరిగింది. ఉన్న సిబ్బందితోనే మెడికల్ క్యాంపులు నిర్వహించడం తద్వారా ప్రజలకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలు కూడా చేపట్టారు. ముఖ్యంగా వర్షాకాలం రావడంతో కాచిన నీరు చల్లార్చి వడగట్టి తాగాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో దిబ్బలు మురికిగుంటలు తొట్టిలో నీరు నిలువ ఉంచడం వంటి విషయాలపై పూర్తి అవగా హన కల్పించారు. ముఖ్యంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ ఈ యొక్క అవగాహన కార్యక్రమాన్ని కూడా పూర్తిస్థాయిలో చేపట్టడం ఉన్నత స్థాయి అధికారుల చొరవ చూపడం చిట్వేలి మండలంలో ఎప్పుడు లేని విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తలు తెలియజేస్తూ ప్రజలను అవగాహన పరుస్తూ మెడికల్ క్యాంపులు నిర్వహించారు.ఈకార్యక్రమంలో 13 సచివాలయాల ఏఎన్ఎంలు.ఎం.ఎల్.హెచ్ పి లు, ఆశ వర్కర్లు, ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలు తనిఖీ చేసిన ఎంపీడీవో



**కలికిరి మేజర్న్యూస్:** కలికిరి మండలపరిషత్ అభివృద్ధి అధికారి, భానుమూర్తి రావు మరియు డిప్యూటీ పరిషత్తు అభివృద్ధి అధికారి మహమ్మద్ రియాజుద్దీన్, మండలంలోని పలు సచివాలయాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని మేడికుర్తి, పారపట్ల, అద్దవారిపల్లె, మహల్, గుండ్లూరు మరియు పల్లవోలు గ్రామ సచివాలయములను ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయమునకు హాజరు కావలయునని హాజరు కానివారిపై క్రమశిక్షణ చర్యలు గైకొనబడునని మరియు కౌశలం సర్వే, స్వర్ణ పంచాయత్ మరియు స్వామిత్వ సర్వే పై మరియు ఇతర సర్వే లపై సిబ్బందితో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశీ విద్య ఉపకార వేతనాల విడుదలకు చొరవ చూపండి

▪ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ విద్యార్థుల వినతి ▪ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ మంత్రి చొరవ ప్రశంసనీయమని వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వం విదేశాలలో చదువుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లించకుండా బకాయిలు పెట్టడం జరిగిందని,దీనిపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తును దృష్టిలో ఉంచుకుని బకాయిలు విడుదల చేయాలని ఆస్ట్రేలియా మెలబౌర్న్ పర్యటనలో వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును విద్యార్థులు కలిసి వినతి పత్రం అందజేశారు. తెలుగు దేశం ప్రభుత్వం ఎంతోమంది విద్యార్థులు ఎన్టీఆర్ విదేశీ విద్యనిధి ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన ఉపకార వేతనాలతో ఉన్నత విద్యలను అభ్యసించడం జరిగిందని గుర్తుచేశారు. ఆస్ట్రేలియా మెలబౌర్న్ పర్యటనలో భాగంగా గ్రాండ్ హ్యాట్ లో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో భారత విద్యార్థులు మంత్రిని కలుసుకున్నారు. అలాగే ఎపిలోకూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమకార్యక్రమాలుఅమలుతీరును కొనియాడారు.యువమంత్రినారాలోకేష్రాష్ట్రానికి పరిశ్రమ



లు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంలో చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత 29వ వార్డ్ బూత్ కన్వీనర్,కెఎస్ఎస్ మెంబర్ బోనాసి జాన్ బాబు కుమారుడు విలియం బాబు ఆస్ట్రేలియాపర్యటనకువిచ్చేసిన ఎపి మంత్రి,తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే రాష్ట్రంలో అమల వుతున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ సాధించాయని కితాబునిచ్చారు.చంద్రబాబు నాయుడు సారధ్యం,లోకేష్ నాయకత్వం,పవన్ కళ్యాణ్సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చుతు న్నాయ న్నారు.తెలుగుదేశం పార్టీ కూటమిప్రభుత్వంలోప్రజలకు మరింతగా చేరువైందని ,ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ కృషికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎన్టీఆర్ విద్యానిధి విదేశీఓవర్సీస్ప్రభుత్వస్కాలర్షిప్ సహకారంతో మోనాష్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు విలియంబాబు,సాయి,శ్రవణ్,రుచితలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత ఆధార్ అప్డేట్ చేసుకునే అవకాశం

– సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు సూచన

**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** విద్యార్థులకు ఉచిత ఆధార్ అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో నందు ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు వారి పిల్లలకు సంబంధించిన ఆధార్ వేలిముద్రలు,కళ్ల స్క్రీనింగ్ చేసుకోవచ్చునన్నారు.విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాలంటేఆధార్అప్డేట్తప్పనిసరిఅన్నారు.ఈఅవకాశాన్ని మండలంలోని విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి

▪ గ్రామ కమిటీ నాయకులతో నియోజకవర్గ అబ్జర్వర్ల భేటీ ▪ తెలుగుదేశం కార్యకర్తల్లో అలజడి





**చిట్వేలి, మేజన్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అంటే రైల్వే కోడూరు నియోజకవర్గం ఉమ్మడి కడప జిల్లాలో గుర్తుకొచ్చి అంశం పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీని నమ్ముకున్న నాయకులు కార్యకర్తలు ఎన్ని వడుదుడుకులు వచ్చినా పార్టీని అంట పెట్టుకుని ఉన్న కార్యకర్తలు ఈ నియోజకవర్గంలో ఉండడం ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పాలన సాగించేటప్పుడు ఈ నియోజకవర్గం వారి చేతుల్లోకి జారిపోయింది. అది ఎవరు చేసిన తప్పు ఎప్పుడు జరిగింది అన్న మాటకు వస్తే అప్పటి తెలుగుదేశం పెద్దలు పార్టీని కాపాడుకుంటూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని ముందుకు నడిపించారు. వారు లేని లోటు ఇప్పుడు కనబడుతుంది ఆ పార్టీలో ఈ నేపథ్యంలో టిడిపి ఇన్చార్జిగా ముక్కరూపానంద రెడ్డి,కి అధిష్టానం రైల్వే కోడూర్ నియోజకవర్గ పగ్గాలు ఆయనచేతికి ఇచ్చిన మాట తెలిసిందే. కూటమి ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యే ని కూడా కష్టపడి గెలిపించుకున్నారు. ఇదంతా జరిగిపోయిన తర్వాత మొదలైన మండల టిడిపి అధ్యక్షుల పదవీకాలం ముగిసి చానల్ అయింది. కొత్త గ్రామ కమిటీలను వేసి తద్వారా మండల అధ్యక్ష పదవిని ఎన్నుకునేందుకు కసరత్తు మొదలుపెట్టారు. ఇది గత మూడు నెలల నుండి చిట్వేలి మండలంలో కొనసాగుతున్న తంతు. ఈ నేపథ్యంలో గురువారం,ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నలుగురు అబ్జర్వర్లు రాక కొత్తగా గ్రామ కమిటీలలో పేర్లు నమోదు అయిన వారితో మండల అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలని అను కుంటున్నారోఆ అబ్జర్వర్లు ఆ వ్యక్తులను అడిగినట్లు సమాచారం.ఉదయం 10:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకుఉత్కంఠకొన సాగింది. పోలీసుల మోహరింపు రైల్వే కోడూరు సిఐ పి వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎటువంటిఅవాంఛనీయసంఘటనలు తలెత్తకుండా గట్టిగా ఏర్పాట్లు చేశారు. ప్రశాంతంగా సాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి ఎప్పుడూ లేనివిధంగా ఇలా జరగడం వలన కార్యకర్తలలో అలజడి రేగింది. కూటమి ఏర్పడ్డాక ఈ విధంగా జరగడం తెలుగుదేశం కార్యకర్తల్లో ఆలోచన మొదలయ్యాయి. ఆఖరికి సమాచారాన్ని తీసుకొని అధిష్టానానికి పంపి నిర్ణయం అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పి పోవడంతో ఈరోజే జరిగిపోతుందనుకున్నా వారందరికీ నిరాశ మిగిలింది. ఏది ఏమైనా కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి పార్టీ నీ ముందుకు తీసుకు వెళ్లాలంటే గట్టి నాయకుడు ఇప్పుడున్న పరిస్థితుల్లో అవసరమని కార్యకర్తల నోట మాటలు వినపడ్డాయి. వందల సంఖ్యలో అక్కడికి చేరుకున్న గ్రామాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల సభ్యులు వారి వారి విధానాలను అబ్జర్వర్ల దృష్టికి తీసుకు వచ్చినట్లు మండల విషయాలు తెలిపినట్లు సమాచారం. చిట్వేలి మండలంలో ఇలా జరగడం పట్ల ఉన్నత స్థాయిలో ఉన్న పార్టీ సంబంధిత నాయకులు అన్ని వర్గాలను కలుపుకుపోయే విధంగాఎన్నిక ఉంటుందని ఇది ఒక కుటుంబ మని అందరూ గుర్తుపెట్టుకోవాలని వచ్చిన ప్రతి ఒక్కరికి అబ్జర్వర్లు సూచించినట్లు సమాచారం. వారు లోపల కార్యకర్తలు గేటు బయట మధ్యలో పోలీసులుఇలాజరిగినఈ కార్యక్రమంలో కార్య కర్తలుచాలామంది నిరాశకు గురైనట్లు సమాచారం ఎవరికి వారే యమునా తీరం అన్నట్లు తయార యిందని గుసగుసలు వినపడ్డాయి. ఇప్పటికైనా స్పష్టమైన విధానాన్ని అధిష్టానం నిర్ణయించి నిర్ణయం తీసుకుంటుందేమో వేచి చూడవలసిన పరిస్థితి కార్యకర్తలకు ఏర్పడిందని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు అంటున్నారు.

# నిజమైన టీడీపీ నాయకులను గుర్తించండి

ఎమ్మెల్సీ శ్రీకాంత్‌కు వినతి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో నకిలీ మద్యం కేసుతో తెలుగుదేశం పార్టీకి మకిలి సోకిందని మీరు జోక్యం చేసుకొని తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి జీవం పోయాలని టిడిపి నాయకులు ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు మొరపెట్టుకున్నారు. గురువారం మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి లో ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఎమ్మెల్సీ శ్రీకాంత్ ను కలసి పార్టీ స్థితిగతులపై వివరించారు. పార్టీ అధికారంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి గౌరవం లేదని నాడు వైకాపా అరాచక పాలనలో కేసులు, అరెస్టులు, దాడులు భరించినా నేటికీ ఆ గాయాలు మానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పార్టీకి పూర్తిస్థాయిలో కష్టపడి కష్టనష్టాలకు నిలబడి సేవ చేసిన నాయకులకు గౌరవం లేకపోగా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో కానరాని అవకాశవాద నాయకుల తో పార్టీ సిద్ధాంతాలు అటకెక్కి పక్కదారి పట్టినట్లు చెప్పారు. ఇప్పటికైనా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తున్న నిజమైన నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం పార్టీకి కంచుకోటని పార్టీఅధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గం లో ప్రక్షాళన జరుగుతుందని అక్కడి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే నాయకుడిని నియమించి తెలుగుదేశం పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# చేతికి అందిన వరి పంట నీటి పాలు

▪ మండలంలో రైతుల ఆవేదన ▪ తుఫాన్ కారణంగా నీట మునిగిపోయిన వరి ▪ అపార నష్టం... నివారణ చర్యలు తీసుకోవాలని రైతుల మనవి



**నందలూరు మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికి అందిన పంట నీటి పాలు అయిందని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెయ్యేరు నది అనుకొని ఉన్న పలు గ్రామాలు చాలా వరకు నష్టం వాటిల్లింది. కోతల దగ్గర వచ్చే సమయంలో కాహైన తుఫాన్ తీవ్ర నష్టం కలిగించింది అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు . అడపూరు గ్రామ పంచాయతీ లోని నాగిరెడ్డి జయచంద్ర రెడ్డి చెందిన ఐదు ఎకరాల వరి పంట మొత్తం నీట మునిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . వరి కోతలసమయంలో వచ్చిన తుఫాన్ కారణంగా చాలా నష్టం వచ్చిందని అన్నారు. వరి కోయడానికి కూడా విలు లేకుండా వర్షాలకు వాగిపోయిందని అన్నారు, నీటిలో తడిచి మొలకలు వస్తున్నాయని ఆవేదన చెందు తున్నారు.వ్యవసాయంపైఆధారపడి ఉన్నామని తమకు న్యాయం చేయాలని కోరారు.

# వాయుగుండం ప్రభావంతో మండలంలో భారీవర్షాలు

– పొంగి ప్రవహిస్తున్న వాగులు,వంకలు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో గురువారం పలు వాగులు,చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి.ముఖ్యంగా గాలివీడు – మదనపల్లి ప్రధాన రహదారి పెద్దమండ్యం వద్ద కుషావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది.దీనిని అధికారుల సైతం పరిశీలించారు.వాహనాల రాకపోకలకు సైతం ఇబ్బంది ఏర్పడింది.ఈ వర్షాలతో మండలంలోని అన్ని గ్రామాలలో చిన్నచిన్న కుంటలు,వాగులు,కాలువలు జోరుగా ప్రవహిస్తుండగా 80 శాతం చెరువులు నిండిపోయాయి.వాయుగుండం ప్రభావంతో ఇంకా వర్షాలు ఉన్న నేపథ్యంలో చెరువులు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది.ఈ వర్షాలతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రబీ సీజనుకు ఈ వర్షాలు అనుకూలంగా ఉంటాయన్నారు.భూగర్భ జలాల సైతం పెరిగి సాగుకు మేలు చేకూరుతుందన్నారు.మరోరెండురోజులుపాటు భారీవర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,యువకులు విద్యార్థులు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



# సమస్యలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకే మేక్-ఏ-థాన్

మిట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారి ఆధ్వర్యంలో "మేక్-ఏ-థాన్ 2025" మేక్ ఫర్ మదనపల్లె అనే హ్యాకథాన్ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆనంద్ సపాటే,డిప్యూటీ ప్రోగ్రాం మేనేజర్,టైటాన్ కంపెనీ,బెంగళూరు గెస్ట్ అఫ్ హానరుగా డాక్టర్ కే.మంజుల,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్,కృషి విజ్ఞాన కేంద్రం,కలికిరి పాల్గొన్నారు.ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆనంద్ సపాటే మాటాడుతూ విద్యార్థులకు టెక్నాలజీపై మరియు వాస్తవ సమస్యలనుఎలాఎదుర్కోవాలో ఈ కార్యక్ర మం యొక్క ముఖ్య ఉదేశ్యమన్నారు.ఎంతో మంది విద్యార్థులు టెక్నాలజీపై మక్కువతో అవగహన పెంచుకోగలరు కానీ,ఆ టెక్నాలజీని నిజమైన ప్రతిరోజు మనం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాలను నిర్వీర్యం చేయగలిగే స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.తద్వారా విద్యార్థులలో ఆలోచన మరియు నైపుణ్యతను పెంచుకోగల శక్తి మరియు ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన్యనపై అవగాహన పెరుగుతుందన్నారు.మరో గెస్ట్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ మదనపల్లె పరిసర ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనే ప్రయత్నం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దశ్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్,ఉమ్మడి చిత్తూర్ జిల్లా టమోటా పంటలకుప్రఖ్యాతిచెందినప్రాంతమని, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో శాస్త్రీయ పద్దతులను రైతులకు అవగాహన కల్పించి,వారి సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి,పట్టు వస్త్రాలపై మరియు టూరిజం మొదలైనవి ఇందులో ప్రధాన సమస్యలుగా ఎంచుకొని వాటి పరిష్కారాలు ఇందులో ముఖ్యమైనవని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యత గుణాలు పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.మేక్-ఏ-థాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు వాస్తవ ప్రపంచ సమస్యలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే అవకాశం ఇస్తాయని,స్థానిక సమాజ అభివృద్ధికి కూడా ఇవి తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలోఎకో-సిస్టండెవలప్మెంట్‌పార్టనర్స్ అనన్య ,ప్రాగ్రాం మేనేజర్,ఇన్యూనిటీ,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్‌కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్. కుసుమ,డాక్టర్ కిరణ్ కుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జల ప్రవాహాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీవో పట్నాయక్



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో గత మూడు రోజులుగాకురుస్తున్నభారీవర్షాలకుజలాశయాలు నిండి మరవ పోతున్నాయని జల ప్రవాహాల వద్ద ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. గురువారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్ రెడ్డి తో కలిసి మండలంలోని కొటాల, గోపి దీన్నె, జుంజురపెంట, ఆర్ ఎన్ తాండ పంచాయతీలలో సుడిగాలి పర్యటనలు చేశారు. జల ప్రవాహాల వద్దకు వెళ్లి ప్రజలను అప్ర మత్తం చేయడంతో పాటు సంబంధిత రెవెన్యూ, సచివాలయ అధికారులకుపలుసూచనలుసలహాలు చేశారు. అనంతరం సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష జరిపి పెద్దేరు ప్రాజెక్టు, చెరువుల జల ఉధృతిపై ఆరా తీసి ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే పరిష్కరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలన్నారు. స్వామిత్వ సర్వే గురించి9(2) తో పాటు పిపిఎం ఇస్తూ అక్నాడ్జిమెంట్ తీసుకొని భద్రపరచాలని, ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని, ఇన్వాల్యుడ్ ఫోన్ నెంబర్ తొలగించి ఖచ్చితమైన ఫోన్ నెంబర్ తో స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఫీడ్ చేయాలని, ఐ వి ర్ యస్ 80 శాతం పైగా వచ్చేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తూడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి కువైట్ ఎయిర్ పోర్ట్‌లో ఘన స్వాగతం



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత దర్శకులు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజికల్ ప్రోగ్రాం కు టీకేఎస్ కువైట్ ఆహ్వానం మేరకు విచ్చేసిన ముఖ్యఅతిథిగా తిరుపతి తూడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డికి కువైట్ ఎయిర్పోర్ట్ నందు ఎన్నారై టిడిపి నాయకులు కంచన రెడ్డి శేఖర్ గల్ఫ్ అరబ్ దేశాల జన సేన కన్వీనర్ కంచన శ్రీకాంత్, కో కన్వీనర్ జిగిలి ఓబులేసు,జనసేన ఎగ్జిక్యూటివ్ నెంబర్ రెడ్డి చర్ల ఆంజనేయులు, ఎన్డీఏ కుటుంబ పార్టీ నాయకులు, టీకేఎస్ కమిటీ అధ్యక్షులు, టీకేఎస్ సం కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

## సుబ్బరామరాజు సుదర్శన్ రాజు నాగేంద్ర రాజు ఆధ్వర్యంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు టోల్గేట్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు భారీ ఎత్తున పాల్గొని బాణాసంచాలతో అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతయు సుబ్బరామరాజు, సుదర్శన్ రాజు, నాగేంద్ర రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రభాస్ అభిమానులు పాల్గొని ఆనందాన్ని అభిమానులు పంచుకోవడంజరిగింది. ప్రభాస్ ఇలాగే ఆల్ ఇండియా లెవెల్ లోఅభిమానుల గుండెల్లో ఉన్నారని తన నటన చాతుర్యంతో ఆకట్టుకున్నారు.



## శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం బత్యాల భవన్ వద్ద అన్నదాన కార్యక్రమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని బలిజవీధిలో ఉన్న గంగమ్మ తల్లి బత్యాల భవన్ ద్వారా 20వ గురువారం నార్జాల శివయ్య కుటుంబసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు గురువారం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి గురువారం ఈ అన్నదాన కార్యక్రమం ఈ దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికిఒకవేళ దాతలు ఎవరైనా ముందుకు వస్తే వారి పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారు అనుగ్రహిస్తే నిత్య అన్నదానం చేయాలనే ఉద్దేశంతో తన ఆకాంక్షను బత్యాలచంగల్‌రాయలుఈసందర్భంగా వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పీలేరు నియోజకవర్గ అభివృద్ధి నల్లారి కుటుంబంకే సాధ్యం

టిడిపి నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** చరిత్ర సృష్టించాలన్న చరిత్ర తిరగ రాయాలన్న ఒక నల్లారి బ్రదర్స్ కే సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణ రెడ్డి గురువారం అన్నారు. పీలేరు నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల నుండి డయాలసిస్ కేంద్రం పీలేరు ఆసుపత్రిలో లేక తిరుపతి మదనపల్లి, చిత్తూరు రాయచోటి ఆసుపత్రి కేంద్రాలకు వెళుతున్న డయాలసిస్ బాధితులుకు ఎట్టకేలకే పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం పీలేరు వందపడకల ఆసుపత్రికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయడం నల్లారి బ్రదర్స్ వల్లే సాధ్యమైంది చరిత్ర సృష్టించిందని, అలాగే కలికిరి లో జేఎన్టీయూ పాలిటెక్నికల్ కళాశాల అగ్రికల్చర్ కళాశాల సైనిక్ స్కూలు సిటీ బిటి కేంద్రాలు పారిశ్రామికవాడ మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత ఒక నల్లారి బ్రదర్స్ కే దక్కుతుందని ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలుచేసిన నల్లారి బ్రదర్స్కు నియోజకవర్గ ప్రజలు నీరాజనం పలుకుతున్నారని ఒక అభివృద్ధి నల్లారి కుటుంబ సభ్యులకి సాధ్యమ వుతుందని పీలేరు నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే నల్లారి బ్రదర్స్ ముం దుంటారనినియోజకవర్గ జనాలు మాట్లాడుకోవడం జగమెరిగిన సత్యం అని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని అనడంలో సందేహం లేదని కూటమి ప్రభుత్వం లో మహిళ లకు ఆర్టీసీబస్ లో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పింఛన్లు పెంపు, అన్నా క్యాంటీన్ ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం పిఎం రైతు కిసాన్ భరోసా, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు ఇవ్వడంపీలేరు నియోజకవర్గ అభివృద్ధికి ముందడుగు వేసిన ఘనత, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి దక్కుతుంది అని బల్ల గుద్ది చెప్పారు పులి సత్యనారాయణ రెడ్డి. అభివృద్ధి అంటే నల్లారినల్లారిఅంటేఅభివృద్ధి. నల్లారంటే పేరు కాదు అది అభివృద్ధికి ఒక బ్రాండ్ అని అన్నారు పులి సత్యనారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, నాగిరెడ్డి సత్యనారాయణరెడ్డివేణుగోపాల్ రెడ్డి దొరబాబు రెడ్డి సయ్యద్ లడ్డు మహమ్మద్ అభిషేక్ శ్రీనివాసులు ముబారక్ సుధాకర్ రెడ్డి గండబోయినపల్లి గ్రామ యూత్ పాల్గొన్నారు.

## వైసీపీ మండల బూత్ కమిటీ అధ్యక్షుల నియమామకం



– నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డిహరి వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలాల వారీగా బూత్ కమిటీ అధ్యక్షులను ఎంపిక చేసినట్లు గురువారం నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డిహరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెడ్డిహరి మాట్లాడుతూ వైయస్సార్సీపి బలోపేతమే లక్ష్యంగా ఈ నియామకాలు చేసినట్లు తెలిపారు. ఇందులో బి.కొత్తకోట రూరల్ ఏ.సతీష్, బి.కొత్తకోట నగర పంచాయతీ ఇంతియాజ్ అహ్మద్,కురబలకోట శ్రీనివాసులు,తంబళ్లపల్లి డి.నరేంద్రరెడ్డి,పీటీఎంకే.మంజునాథ్ రెడ్డి,పెద్దమండ్యం కే.సందీప్ కుమార్లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బూత్ కమిటీ మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వీరు ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని,కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్ఆర్సిపిని ప్రజలకు మరింత చేరువ చేయాలని త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా నూతన అధ్యక్షులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు

## రాయచోటిలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఈనెల 26వ తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరుగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు బివి రమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన బి.కొత్తకోట మున్సిపల్ కార్మికులతో మహాసభల గురించి చర్చించి,కార్మికులను మహాసభలకు ఆహ్వానించడం జరిగింది. ప్రతి కార్మికుడు తప్పకుండా మహాసభలకు తరలి రావాలని తద్వారా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకురాలు సామ్రాజమ్మ హాజరవుతున్నారని, అదేవిధంగా జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను జరుపుతున్నారని,కావున కార్మికులందరూ కూడా తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంజనీరింగ్ సెక్షన్ గౌరవ అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండి మహాసభలను విజయవంతం చేసిన తర్వాత కార్మికుల సమస్యలపై నూతన కమిటీతో చర్చించుదామని తెలియజేశారు. కార్మికులకు 12 పీ.ఆర్.సి అమలు చేసి 36 వేల రూపాయలు వేతనాలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందని ,తక్షణమే 12 పీఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ మదనపల్లి కన్వీనర్,రామకృష్ణ, వెంకటేశు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# త్వరలో వెండితెర ప్రేక్షకులను కనువిందు చేయనున్న 'విధాత' చిత్రం



- నిర్మాత,కథానాయకుడిగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పరిచయం
- మణికంఠ రాజేంద్రన్ దర్శకత్వం, ఏబిసి ప్రొడక్షన్స్ నిర్మాణం
- మదనపల్లెకు చెందిన నటీనటులతో స్థానికంగా షూటింగ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** త్వరలో వెండి తెరపై ప్రేక్షకుల ముందు థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న 'విధాత' చిత్రం.మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిచే ఏబిసి ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో చిత్రం నిర్మాతగా మరియు కథానాయకుడిగా నటించారు.చిత్ర దర్శకులు, కెమెరామెన్,ఎడిటర్ మణికంఠ రాజేంద్ర బాబుచే తెరకెక్కించారు.హైదరాబాదుకు చెందిన సాంకేతిక నిపుణులతో పూర్తిస్థాయిలో విధాత చలనచిత్రం తెరకేక్కింది.ఈ చిత్రానికి కథా రచయత అప్పలబట్ల సురేష్,గాయకులు సింధూజా శ్రీనివాస్, సురేష్ కాగా నటినటులు మదనపల్లెకి చెందిన వారే వున్నారు.మదనపల్లి ముఖ్య కేంద్రంగా తెరకెక్కిన చలనచిత్రం విధాత.ఈనెలలో హైదరాబాదులో ప్రీమియర్ షోకు ప్రదర్శనకు చిత్ర నిర్మాత,దర్శకులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా వెండితెర సీనియర్ నటుడు ఓ ప్రధానపాత్రలో నటించడం జరిగిందని వినికిడి. డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఇప్పటికే ఏబిసి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది.అలాగే విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులుగాను, స్వర్ణ కారులు సంఘం జాతీయ కార్యదర్శిగాను, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మనుగాను బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా తెలుగు,వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర,జాతీయ అధ్యక్షులుగాను బాధ్యతలునిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆయనలో దాగివున్న కళాకారుడు విధాత చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. అద్భుత నటనతో ప్రేక్షకుల మన్ననలు అందుకొనే విధంగా తన నటనను ఈ చిత్రంలో ప్రదర్శించారు.ప్రేక్షకులు ఆదరిస్తే మరిన్ని మంచి చిత్రాలు నిర్మాణానికి ఇక్కడ నుండి ఊపిరి పోసుకోనున్నాయి.సగటు మనిషి జివితంలో జరిగే అనూహ్య మార్పులతో,పూర్తి స్థాయి నిడివితో పాటు,వర్తమాన చలన చిత్రాల నిర్మాణంలో తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలతో,ప్రేక్షకులు అభిరుచికి తగిన అన్ని హంగులతో విధాత చలన చిత్ర నిర్మాణం జరుపుకుంది.మదనపల్లికు చెందిన నటినటులు,నటనకు వారి నటన ప్రతిభకు, దర్శకులు వారి నుండి రాబట్టిన విధానం అన్ని వర్గాలప్రేక్షకులనుమంత్రముగ్దుల్ని చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు.ఈ చిత్రంలో ఈశ్వరయ్య ఒక చిన్న సాధారణ రైతు కూలీ.తన జీవితంలో తన కుటుంబాన్ని సర్వస్వాన్ని కోల్పోతాడు.అనంతరం తన బావ ద్వారా తన జీవితంలో కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తాడు.ఈనేపథ్యంలోతన కుటుంబం తనకు దూరంకావడానికికారణమైనవిలన్ శివారెడ్డికి గుణపాఠంనేర్పిసమాజానికిఎలా ఉపయోగపడ్డారో కథాంశంతో సినిమా ముందుకు సాగుతుంది.



# పేకాట రాయుళ్లు ఏడు మంది అరెస్టు

**వారి నుండి 42 వేల రూపాయలు నాలుగు మోటర్ సైకిల్లు, ఒక కారు స్వాధీనం**



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం తలుపుల గ్రామం పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతున్నటువంటి ఏడు మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి 42 వేల రూపాయలు నాలుగు మోటర్ సైకిల్లు, ఒక కారు స్వాధీన పరచుకోవడం జరిగింది. ఇంకా ముగ్గురు వ్యక్తులు పారిపోవడం జరిగింది. వారి కూడా పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.మండలంలో ఎక్కడైనా ఎవరైనా పేకాట లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించాలని చూస్తే గట్టి చర్యలు తీసుకుంటామని పీలేరు సిఐ యుగంధర్ తెలిపారు.మొత్తం 10 మంది అదుపులోకి తీసుకోవడం జరిగింది. మస్తాన్, ఎల్లారెడ్డి, వినోద్, మునిరాజ నాయుడు, నిజాముద్దీన్, రెడ్డి శేఖర్ రెడ్డి, మునిశేఖర్, పారిపోయిన ముద్దాయిలు బూతు రమణ, రాయుడు, మూరె భువనేశ్వర్ రెడ్డి వీరి వద్ద నుండి మొత్తం 42,090, రూపాయలు రెండు పల్సర్ బైకులు, రెండు యూనికాన్ బైకులు ఒక శాంట్రో కారు సహా స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

# బీసీలకు అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేశాం

**టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వ కాలంలోబీసీల అభివృద్ధికి అనేక పథకాలు అమలుచేసినట్లు చమర్తి గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా బీసీ లకు ఏవైనా సమస్యలు, పనులు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని, వాటి పరిష్కారానికితక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో టీడీపీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, నాయకులురాంప్రసాద్,శ్రీను,అలాగేమూడుపద్మశాలినాయకులు పాల్గొన్నారు.

# ఏఐబీఎస్‌ఎస్ జిల్లా నూతన కమిటీల ఎన్నిక ఏకగ్రీవం

**– అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాగు నాయక్ వెల్లడి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆలిండియా బంజారా సేవా సంఘం (ఏఐబీఎస్ఎస్) అన్నమయ్య జిల్లా నూతన కమిటీ సభ్యులు ఎన్నిక గురువారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాగు నాయక్ ఆధ్వర్యంలో పుంగనూరు పట్టణం నందు జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు చక్రి నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా నూతన కమిటీ సభ్యులు నియామకం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లాలోని మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి,పెద్దమండ్యం,పీలేరు,ములకలచెరువు,బి.కొత్తకోట,కె.వి.పల్లి,కలకడ మండలాల నుంచి జిల్లా కమిటీకి సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు నాగు నాయక్ స్పష్టం చేశారు.శాఖ రాష్ట్ర ఆదేశాలు మేరకు త్వరలోనే నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆలిండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో జాతి అభివృద్ధికి,ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు సాధించుకోవడానికి వీలుగా సంఘం సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.అలాగే రాజ్యాంగంలోఎస్టీలకురావాల్సిన హక్కులను సాధించుకుని రిజర్వేషన్లు ద్వారా స్థానిక సంస్థలతోపాటు వివిధ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి మరియు విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో తమ ప్రయోజనాలు కాపాడుకోవడానికి సంఘం రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# వీరబల్లి పిఎసి చైర్మన్‌కు ఘన సన్మానం



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి పీఏసీచైర్మన్‌గా నియమితులైన ముద్దులూరి అమరేశ్వరరాజు నీ వీరబెల్లి యూత్ ఐ టిడిపి రాజంపేట జనరల్ సెక్రెటరీ సాయిరాజుఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమరేశ్వర రాజు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి,రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజుకి, మరియు వీరబల్లి మండల టిడిపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలుతెలియజేస్తున్నాననీ,మెరుగైనపనితీరు కనబరిచి తనకు అవకాశం ఇచ్చిన వారికి మంచి పేరు తెచ్చేలా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.



# పిపిపి విధానంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ రిజర్వేషన్లకు ముప్పు

**– బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బంధన్ గౌతమ్ కుమార్ వెల్లడి – మదనపల్లెలో వైద్య పోరాట ధర్నా సూపర్ సక్సెస్**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) మదనపల్లి ఆధ్వర్యంలో చిత్తూరు బస్టాండ్ సర్కిల్ నందు గురువారం వైద్య పోరాట ధర్నాకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి,కూటమి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం చేస్తూ పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్) విధానాన్ని ప్రవేశపెట్టింది. బడుగు, బలహీన వర్గాలకు అందాల్సిన ఉచిత వైద్యాన్ని అగ్రకుల పెత్తందారులకు పీపీపీ ద్వారా కాలేజీలు పంచిపెట్టే ప్రయత్నం చేస్తే,బహుజనులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ పేదలకు అండగా ఉంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన పిపిపి విధానం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ విద్యార్థులకు రాజ్యాంగం ద్వారా రావాల్సిన రిజర్వేషన్ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలకు ఉచితంగా అందాల్సిన వైద్యం ప్రైవేట్ వ్యక్తులు మరియు సంస్థలకు అప్పగిస్తే వారు ఎలా ఉచితంగా వైద్యం అందజేస్తారని మండిపడ్డారు.ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన పిపిపి విధానాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేట్ పరం చేస్తున్న 10 మెడికల్ మెడికల్ కళాశాలలను మరియు మదనపల్లిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వమే నడపాలని లేకపోతే ప్రజాకోర్టులో అధికారపార్టీని ఎండగతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ జడ్జి గుర్రప్ప,రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్,చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా అన్నమయ్య జిల్లా నాయకులు మరియు అన్ని నియో జకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని వైద్య పోరాట ధర్నాను విజయవంతం చేశారు.



# సమయం కాకముందే సచివాలయ సిబ్బంది రైట్ రైట్



– సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు – ఎంపీడీవో శ్రీనివాసులు

**చిట్వేలి, మేజర్ న్యూస్** : సచివాలయాల పనితీరు ప్రజలకు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఇస్తానుసారంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోక తప్పదని చిట్వేలి ఎంపీడీవో శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం, సచివాలయం అంటే ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధుల్లో ఉండవలసిన సచివాలయ సిబ్బంది సాయంత్రం నాలుగు గంటల నుండి రైట్ రైట్ అంటూ సంతకాలు పెట్టి వెళ్ళిపోతూ ఉన్నారని చిట్వేలి సచివాలయం ఇలా తయారైందని పలువురు ప్రజలు వారి పనులపై వెళ్లిన వారు గత పది రోజుల నుండి వాపోతున్నారు. ఈ నేపథ్యంలో సాయంత్రం నాలుగు గంటల 20 నిమిషాల సమయంలో ఎంపీడీవో సచివాలయాన్ని సందర్శించారు. వెళ్లిన వారందరి సంతకాలు ఉన్నాయి తప్ప వారు అక్కడ లేకపోవడంతో అవాక్కయ్యారు. రోజు ఇలాగే జరుగుతుందని ఆరా తీశారు. రికార్డును పరిశీలించారు. సమయపాలన పాటించకుండావిధులునిర్వహిస్తే ఎలా వెళ్ళిపోతారని ఎంపీడీవో సచివాలయ సిబ్బందిని అడిగారు. అందరం ఇక్కడే ఉన్నామంటూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. కానీ వాస్తవానికి సచివాలయంలో ఇద్దరు మాత్రమే ఉండడం మరి ఇద్దరూ బైక్ లో వెళ్లేందుకు బయటికొచ్చి వెళుతున్నప్పుడు ఎంపీడీవో రాకను గుర్తించి తిరిగి ఆ ఇద్దరు కూడా సచివాలయంలోకి చేరుకోవడం మిగిలిన వారు లేకపోవడం ఇవన్నీ గమనించారు. ఎంపీడీవో ఇటుమధ్యకాలంలోప్రతిరోజు సచివాలయ సిబ్బందిని వారి పనితీరును ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేరా సమయపాలన పాటిస్తున్నారా లేదా పూర్తిస్థాయిలో విచారించేం దుకు సచివాలయాలకు ఎంపీడీవో వెళ్లి పరిశీలిస్తున్నారు. చిట్వేలి లో ఉన్న సచివాలయం పైఅనుకోకుండావెళ్లడంతో సిబ్బంది అవాక్క య్యారు.అందరినీపిలిపించి సచివాలయ సిబ్బంది తో మాట్లాడినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సచివాలయ సిబ్బంది సమయపాలనపాటించి విధులు నిర్వహించినప్పుడే ప్రజల నుండి విశేషంగా సచివాలయ సిబ్బందికి గుర్తింపు వచ్చి సిబ్బందికి కూడా మంచి పేరు వచ్చేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఉన్నత స్థాయిఅధికారులఆదేశాలను సచివాలయ సిబ్బంది అనుసరించి విధులు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వీఆర్వో సునీల్, నరసింహులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో హరినారాయణ, జడ్పిటిసి మోహన్ రెడ్డి,ఎంపీపీ సాయిలీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్తీ మద్యం లేకుండా నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే గ్రామాల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు తాండవించడమే కాకుండా ఏకంగా నకిలీ మద్యం తయారీ జరిగిందన్నారు. అయితే ఇంత జరిగినా ఇప్పటికి గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతూనే ఉన్నట్లు తెలిపారు.ఎక్సైజ్ పోలీసులు వాటిని నిరోధించి ప్రజలు ప్రాణాలు



కాపాడాలన్నారు.ఉపాధి హామీ ఏపీ నారాయణ స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకల్లు దొరక్కుండా ప్రభుత్వం ఈకేవైసీప్రవేశపెట్టిప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బ్యాంకు లింకేజ్, వివో శ్రీనిధి వనతి ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రుణాలతో సభ్యులు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు దోహదపడుతున్నట్టు వెలుగు ఏపిఎం మధు తెలిపారు. మండలంలోని గ్రామాలలో 33 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వ నిత్యవసర వస్తువులను ప్రజలకు అందజేస్తున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ను అందజేస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను రేషన్ కార్డుదారులకు ఇప్పటికే 80 శాతం మందికి అందజేసినట్లు తెలిపారు. సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు పోషక, పౌష్టిక ఆహారాలను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంఈఓ వెంకటరమణ, వ్యవసాయ అధికారిని స్రవంతి, వెటర్నరీ డాక్టర్ నివేదిత, ట్రాన్స్కో ఏఈ శేషు, హౌసింగ్ ఏఈ చక్రపాణి రెడ్డి, ఎక్సైజ్ఎస్సై వెంకటేశు పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అసత్యప్రచారాలు చేసే ముఠాపై కఠిన చర్యలు తీసుకోండి

జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ కునుగులి ధీరజ్ని ఉదయం 12 గంటలకు జనసేన రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతంశెట్టి నాగేంద్ర మరియు జనసేన సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగాకలిశారు.. ఈ సందర్భంగా పార్టీకి సంబంధం లేని వ్యక్తులు పార్టీ అని చెప్పి పార్టీకి నష్టం కలిగించే వారిమీద మరియు ప్రత్యక్షంగా ఎఫ్బి ఐడిలతో ఫేక్ లతో పార్టీకి నష్టంకలిగేలా నాయకుల మీద అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననం చేస్తూ ఉన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్ని రకాల ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది, గతంలో రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులు కూడా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎస్పీ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి.. నివేదిక తెప్పించుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జోగినేని మణి,పగడాలచంద్రశేఖర్, ఆలం రమేష్, పగడాల వెంకటేష్, ఆనాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో ఉమ్మడి కడప విద్యార్థులు




**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** విజయవాడలోని మురళి రిసార్ట్స్ నందు గురువారం నుండి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలలో ఉమ్మడి కడప జిల్లా విద్యార్థులు పాల్గొన్నారని కళా ఉత్సవ్ జిల్లా నోడల్ ఆఫీసర్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ కళా ఉత్సవ్పోటీలకు ఎస్సీఆర్టీ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతవహించగాపాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారాతమప్రతిభనుప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికనుఅందించడం,ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో కళా ఉత్సవ్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహి స్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గాత్ర, వాద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, కథా



కథనం పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా నుంచి 23 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్కార్ట్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులుభ్రమరాంబఎబినేజర్ పాల్గొన్నారు.

# ప్రతి భక్తునికి దేవుని అనుగ్రహం కలిగేలా పనిచేయాలి

- నిత్య పూజేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం
- నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు
- ఆలయ చైర్మన్గా జంగిటి రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం



**సిద్ధవటం,మేజర్ న్యూస్ :** లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ్యేశ్వర ఆలయ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు మండలంలోని వంతటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర నూతన ఆలయ పాలకమండలి సభ్యుల చేత సిద్ధవటం రంగనాథ స్వామి ఆలయంలో గురువారం ఎండోమెంట్ ఈవో శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేయించారు ఆలయ చైర్మన్గా జంగిటి రాయిందే ప్రసాద్ పాలకవర్గ సభ్యులు, మల్లేశ్వరి, వసంత, వెంకట సుబ్బయ్య, కృష్ణయ్య, పార్వతమ్మ, వెంకటసుబ్బయ్య, రాజేశ్వరి, శివారెడ్డి రూప ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా నియోజ కవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ నిత్యపూజేశ్వర కోన ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ రాజేంద్రప్రసాద్ పాలక మండలి సభ్యులు ఒక బాధ్యతగా తీసుకొని భక్తులకు మెరుగైన వసతుల కోసం కృషి చేయాలని తెలిపారు మహిళలకు టాయిలెట్ గదులు, రెండవ ముఖ ద్వారం నుండి పంచలింగాల వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిందుకు నా వంతు పూర్తిగా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు ప్రతి సోమవారం శివ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యేటట్లు చూడాలని తెలిపారు సిద్ధవటం మండలం శ్రీశైల దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిన ఈ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామనితెలిపారు ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషిచేసి భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని కార్తీక మాసాలలో వచ్చే శివ భక్తులకు ఇలాంటి ఆటంకం లేకుండా తగు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సంజీవరెడ్డి, జవహర్ భాష, మాజీ జెడ్పిటిసి చలమయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శంకర్రెడ్డి,ప్రధానకార్యదర్శి రామచంద్రయ్యటిడిపి మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి ఎంపీపీ ప్రతినిధి జ్యోతి చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డిఎండోమెంట్ఈవోశ్రీధర్,ఇన్స్పెక్టర్ జనార్ధన్, సిబ్బంది చంద్ర,పూజారి సుబ్రహ్మణ్యంశర్మ,మండల టిడిపి నేతలు, సర్పంచ్ ప్రతినిధులు, పాల్గొన్నారు.



# అల్పపీడనంగా తీవ్ర స్థాయిలో బలహీనపడింది

ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ

**రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రాష్ట్రంలో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఉత్తర అంతర్గత తమిళనాడు, పరిసర ప్రాంతాల్లో తీవ్ర అల్పపీడనం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థతెలిపింది.ఇవాళఅల్పపీడనంగాబలహీనపడేఅవకాశం ఉందని వాతావరణశాఖఅధికారులుతెలియజేస్తున్నారు. దీని ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కర్నూలు, తిరుపతి జిల్లాల్లో రైల్వే కోడూరు తదితర చుట్టు పక్కల ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలుకురిసేఅవకాశంచాలాఉన్నాయనితెలిపారు.మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు, ఎవరూ చెట్ల క్రింద నిలబడి రాదని అందరూ అప్రమత్తంగాఉండాలనిప్రఖర్జైన్,ఎండీ,విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.